Home

**Hasyanandam e-book - June-2014 Issue**






ప్రతాప వెంకట సుబ్బారాయుడు

# పాపారావు పిప్పిపన్ను

98661 87886

పాపారావుకి మనసంతా చిరాగ్గా వుంది. నోట్లో కుడివైపున్న పిప్పిపన్ను నొప్పి తెగ ఇబ్బంది పెట్టేస్తోంది. దాని దుంపతెగ రెండురోజుల క్రితం సన్నగా నొప్పి ప్రారంభమై ఇంతింతగా పెరిగి ఇప్పుడు నోరు కదపనీయడం లేదు. కంట్లో నలుసు... చెవిలో జోరిగ... చెప్పులో రాయిలకి పిప్పిపన్ను ఎందుకు కలపలేదో ఆ రాసిన మహానుభావుడు.

ఇంట్లో ఇల్లాలితో మాట్లాడలేకపోతున్నాడు. ఆఫీసులో పని చేసుకోలేక పోతున్నాడు. నొప్పి అదంతట అదే తగ్గిపోతుందని ఎదురుచూశాడు.



పంటిమీద దట్టంగా పేస్ట్ పూశాడు. ఎవరో చెబితే లవంగాన్ని కొరికి దాని రసం పంటికి తగిలేలా నాలుకతో రాసుకున్నాడు.

ఎన్ని చేసినా మొండి నొప్పి తగ్గితేనా? ఒకసారి తనకి పిన్ని వరసయ్యే ఒకావిడకి సాయంగా పంటి డాక్టర్ దగ్గరకి వెళ్ళాడు. ఆవిడ పంటికి రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్ నాలు గయిదు సిట్టింగులు చేశాడు. అప్పుడు చూశాడు ఆ నరకబాధ. ఆవిడ పంటిమీద రకరకాల పరికరాలూ వుపయోగించాడు ఆ డాక్టర్. పాపారావుకి వాటిలో చిన్నసైజు పలుగు, పార పట్టకారల్లాంటివి కనిపించాయి. ఆయన వాటినుపయోగిస్తున్నప్పుడు ఆవిడ బాధతో గిలగిల్లాడడం... తడవ తడవకి నోటి నుండి రక్తం ఉమ్మేయడం... తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్ళు జలదరిస్తుంది పాపారావుకి. అందుకే డాక్టర్ దగ్గరకి వెళ్ళడానికి భయం.

తెలిసిన మెడికల్ షాపుకెళ్ళి తన పంటిబాధ చెప్పి ఏదన్నా పెయిన్ కిల్లర్ ఇవ్వమన్నాడు.

www.chamatkaram.com http://chamatkaram.com/hasyanandam/Hasyanandam-june-2014/hasyanan...

"అలా మందులు మనకిష్టమొచ్చినట్టు మింగ కూడదు సార్! డాక్టర్‌కి చూపించుకోండి" అని ఒక ఉచిత సలహా ఇచ్చాడు ఆ షాపువాడు.

"బాబ్బాబూ... అలా అనకు నొప్పి భరించ లేకపోతున్నాను" అని షాపువాడిని బ్రతిమిలాడి టాబ్లెట్లు తెచ్చుకున్నాడు. వాటికి నొప్పి తగ్గినట్టే తగ్గి రెండ్రోజులతర్వాత మళ్ళీ విజృంభించింది.

భర్త బాధ చూడలేక "ఎందుకండీ దాన్నలా పెంచి పోషిస్తారు? ఆ దవడ చూడండి ఎలా వాచిందో! పక్కనుండి జాంబవంతుడి బ్రదర్‌లా వున్నారు. మొన్న దేనికోసమో మనింటికి వెరిఫికేషన్ కొచ్చినవాళ్ళు మిమ్మల్ని, మీ ఫోటోనీ మార్చి మార్చి అనుమానంగా ఎన్నిసార్లు చూశారో మర్చిపోయారా? పదండీ, డాక్టర్ దగ్గరకి వెళదాం" అంది తాయరమ్మ.

"ఊర్కోవే... చిన్న చిన్నవాటికి డాక్టర్ల దగ్గరకి వెళతామా? డాక్టర్ కన్సల్‌టేషన్ ఫీజెంతో తెలుసా? అయిదొందలు. ఆ తర్వాత ఎక్స్‌రేలనీ... మందులనీ, టెస్టలనీ... పన్ను పీకడానికీ కలిపి ఎంతవుతుందో తెలుసా? పదివేల దాకా అవుతుంది. ఇంకో రెండ్రోజుల్లో అది తగ్గుతుందో, దాని బాబు తగ్గుతుందో చూద్దు గాని. నా విల్ పవర్ ఏంటనుకున్నావు? అన్నాడు అసహనంగా.

"నాన్నారుకి పాపం డాక్టర్ అంటే భయమేమోనే అమ్మా!" అన్నాడు ఏడేళ్ళ పుత్రరత్నం పున్నారావు.



"కారు చీకట్లో వెళ్తుంది... అప్పుడు..."
"ఏవిటి... వెళ్ళేది?!!"
"కారే...!!" -లకనం మూర్తి

"ఏడిశావు... నాకు భయమేంటిరా?" అన్నాడు మేకపోతు గాంభీర్యం ముఖంలో కనబరుస్తూ మనసులో మాత్రం 'పోయిన్నెల వాడికి జ్వరమొస్తే డాక్టర్ ఇంజక్షన్ ఇవ్వడానికి సమాయత్తమవుతున్నప్పుడు... వాడు ఏడుపు అందుకుంటున్నప్పుడు ఇంజక్షనంటే మగ పిల్లాడెవరన్నా భయపడతాడా? నేనైతే పెద్ద పెద్ద ఆపరేషన్లు సునాయాసంగా చేయించేసు కోగల్ను... ఏవనుకుంటున్నావో... ఆం" అన్నాడు. దానికిప్పుడు వాడి లెవెల్లో రివేంజ్ తీర్చుకుంటున్నట్టున్నాడు.

మరుసటిరోజు ఒళ్ళు తెలియని జ్వరం వచ్చి మంచం మీంచి లేవలేక ఆఫీసుకి వెళ్ళ లేదు. ఏమీ తినకపోవడం మూలాన నీరసించి పోయాడు.

ఇహ లాభం లేదని పాపారావు భార్య చుట్టు పక్కల వాళ్ళని పిలిచి... పాపారావు పిప్పిపన్ను గురించి చెప్పి కాస్త సహాయం చేయమంది.


వాళ్ళు ఆటోని పిలిచి పాపారావు కాళ్ళూ... చేతులూ పట్టుకుని మోసుకుంటూ వెళ్ళి ఆటోలో కుదేసి డెంటల్ హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు.

సిటీ సెంటర్లో అది అయిదు నక్షత్రాల హాస్పిటల్‌గా ధగధగలాడిపోతుంటుంది.

వెంటనే పాపారావుని అడ్మిట్ చేసుకుని... పంటి ఎక్స్‌రే తీసి... రకరకాల పరీక్షలు చేసి... రెండు రోజుల ట్రీట్‌మెంట్ చేసి... కొంత కోలుకున్నాక విజయవంతంగా పన్ను పీకి... ప్లేట్లో పెట్టి బంధుమిత్రులకి చూపించారు. మరో రెండురోజులుంచుకుని పాతికవేల బిల్లు చేసి... వాళ్ళని విడుదల చేశారు.

ఆటోలో ఇంటికొస్తూ... భార్య చేతిలో వున్న ఫైలు అందుకుని తన పన్ను పీకడానికి అయిన ఖర్చు పాతికవేలా? అమ్మో! తనకింకా ముప్ఫై ఒక్క పళ్ళు వున్నాయి. వాటికి కూడా ఇలాంటి సమస్య వస్తే తనలాంటి మధ్య తరగతి మానవుడు విలవిల్లాడిపోతాడు అనుకుంటూ గుండె పట్టుకుని జారిపోయాడు.

ఆటో ఆందోళనగా మళ్ళీ హాస్పిటల్‌వైపు తిరిగింది.







బస్సులో కళ్ళు మూసుకుని కూర్చున్న గిరిని చూసి–"ఏమిట్రా వంట్లో బాగో లేదా? కళ్ళు మూసుకుని కూర్చున్నావ్" అని అడిగాడు.

"నేను బాగానే ఉన్నాను. కానీ ఆ ముసలాలు అలా నిల్చోవడం చూడలేక ఇలా కళ్ళు మూసుకున్నాను." విషయం చెప్పాడు గిరి.



29 of 51 6/2/2014 7:43 PM